సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
సోమవారం | పేజీలు : 8 | 17 జూన్ 2024

## పల్లెలకు పచ్చని శోభ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 16):

5 లో

# గొర్రెలున్నాయా..?

- వికారాబాద్ జిల్లా పశుసంవర్ధక శాఖలో భారీ అవినీతి
- సుమారు 100 కోట్ల అవినీతి
- రాష్ట్రంలో పలుచోట్ల విచారణ
- జిల్లాలోని పథకం అమలుపై ఆరా..?



గత ప్రభుత్వం జిల్లాలో పంపిణీ చేసిన గొర్రెలు(ఫైల్).



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(జూన్16) : మాంసం ఉత్పత్తిని పెంచడం తోపాటు పశువుల కాపరుల ఉపాధి అవకాశాన్ని పెంపొందించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గొర్రెల సమగ్ర అభివృద్ధి, పంపిణీ పథకంలో వికారాబాద్ జిల్లాలో భారీ అవినీతి చోటు చేసుకుంది. గత ప్రభుత్వ హయాంలో రెండు విడుతలుగా గొర్రెలను పంపిణీ చేశారు. మొదటి విడతలో యూనిట్ కాస్ట్ 1,25,000 రూపాయలుండగా, దీనిలో లబ్ధిదారుల వాటా 25 శాతం 31,250 రూపాయలు కాగా, 75 శాతం ప్రభుత్వ వాటా 93,750 రూపాయలుగా నిర్ధారించింది. మొదటి విడతలో ప్రభుత్వ లక్ష్యం 22,027 ఉండగా దీనిలో 10,477 యూనిట్ల ను కొనుగోలు చేశారు. ఒక్కో యూనిట్ లో 20 ఆడ గొర్రెలు, ఒక మోగ పొట్టేలు ఉంటుంది. మొదటి విడతలో 10,477 యూనిట్ల కొనుగోలు కోసం ప్రభుత్వం 98 కోట్ల 22 లక్షల 18 వేల 750 రూపాయలను వెచ్చించింది. మొదటి విడత పథకాన్ని 2018వ సంవత్సరంలో చేపట్టింది. అదేవిధంగా రెండో విడత పథకంను 2023-24లో అమలు చేసింది. రెండో విడతలలో యూనిట్ ధర 1,75,000 రూపాయలుగా నిర్ధారించి, అందులో 25 శాతం లబ్ధిదారుల వాటా 43,750 రూపాయలు, ప్రభుత్వ వాటా 75 శాతం 1,31,250 రూపాయలు గా నిర్ధారించింది. రెండో విడతలో 11,787 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేయాలని నిర్ణయించుకొని 722 యూనిట్ల గొర్రెలను కొనుగోలు చేశారు. దీనికి గాను ప్రభుత్వ వాటా కింద 9 కోట్ల 47 లక్షల 62 వేల 500 రూపాయలను ప్రభుత్వం వెచ్చించింది. రెండు విడుతలలో కలిపి 11,199 యూనిట్ల కింద 2 లక్షల 35 వేల 179 గొర్రెలను కొనుగోలు చేసి పంపిణీ చేశారు పశు సంవర్ధక శాఖ అధికారులు. దీనికి గాను రెండు విడుతల్లో కలిపి గత రాష్ట్ర ప్రభుత్వం 107 కోట్ల 69 లక్షల 81 వేల 250 రూపాయలను వెచ్చించింది. మిగతా 3లో

## పశువుల అక్రమ రవాణా

### తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న పోలీసులు



అక్రమంగా తరలిస్తున్న లేగ దూడలు

ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 16): మండలం పరిధిలోని లక్ష్మీ నగర్ తండా గేటు వద్ద బొలెరో ట్రాలీ వాహనంటిఎస్34టి9675 వస్తుండడంతో పోలీసులు ఆ వాహనాన్ని ఆపి తనిఖీ చేసి చూడగా అందులో ఒక ఆవు మూడు లేగ దూడలు (ఆడవి) ఉన్నాయి. దీంతో ఇవి ఎక్కడికి తీసుకెళ్తున్నారని ఆ డ్రైవరు సుభాన్ ఖురేషిని ప్రశ్నించగా అతడు ధారూర్ మండలకేంద్రానికి చెందిన వ్యాపారి అబ్దుల్ అలీమ్ తండ్రి ఇబ్రహీం వీటిని బొంరాస్ పేట్ మండల పరిధిలోని బురాన్పూర్ గ్రామానికి చెందిన చిప్ప శ్రీకాంత్ తండ్రి సంగప్ప అనే వ్యక్తి వద్ద 50 వేల రూపాయలకు కొనుగోలు చేసి వికారాబాద్‌లోని మాంసపు విక్రయదారులకు అమ్మటానికి తీసుకెళ్తున్నట్టుగా తెలిపాడు. ఆ నేరానికి పాల్పడిన వ్యక్తిపై,వాటిని తరలిస్తున్న వ్యక్తి,ఆ వాహనంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

## జాతీయస్థాయి షాట్ పుట్‌లో హస్నాబాద్ యువకుడికి గోల్డ్ మెడల్

### అభినందించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు



జాతీయ స్థాయి షాట్‌పుట్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన సాయికిరణ్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 16): వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన అల్వాల్ సాయికిరణ్ జాతీయ స్థాయి షాట్‌పుట్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు. మిగతా 3లో

## వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రతీక్ జైన్

- స్వాగతం పలికిన జిల్లా అధికారులు
- అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి చేస్తా..
- మీడియాతో జిల్లా కొత్త కలెక్టర్ ప్రతీక్ జైన్



కలెక్టరేట్‌లోని చాంబర్‌లో బాధ్యతలు చేపడుతున్న కొత్త కలెక్టర్ ప్రతీక్ జైన్.



జిల్లా అధికారులతో కొత్త,పాత కలెక్టర్లు ప్రతీక్ జైన్,సి.నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జూన్16): వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్ ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు పాత కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రిలీవ్ కాగా ఆయన స్థానంలో కొత్త కలెక్టర్‌గా ప్రతీక్ జైన్ బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు మిగతా 3లో

## ఉచిత మధుమేహ నియంత్రణ క్యాంపు

# భారతీయ యోగ సంస్థాన్ ఆధ్వర్యంలో శిబిరం






హైదరాబాద్: జూన్ 12 నుండి 16 వరకు ( 5 రోజులు ) జి హెచ్ ఎం సి, 7 వ ఫేజ్ పార్క్, కే పి హెచ్ బి . నందు నిర్వహించబడింది. ముగింపు సందర్భముగా మధుమేహం వయస్సుతో సంబంధం లేకుండా అనేక మందికి వస్తూఉన్నది,అందునా తెలుగు రాష్ట్రాలలో అధికంగా దానిబారిన పడుతున్నారని గణాంకాలు తెలియజేస్తున్నాయి. మధుమేహం అనేది డిసీజ్ కాదు, మెట బాలిక్‌డిజార్డర్( జీవక్రియలలో లోపం). దానిని జబ్బు అని భావించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. యోగాని ప్రతిరోజూ చేస్తూ,ఆహారంలో మరియు దినచర్యలో మార్పులు చేసుకొని మనస్సుని ప్రశాంతగా ఉంచుకుంటే సుగరు నియంత్రణలో ఉండి తద్వారా జీవితాన్ని ఆనందంగా హాయిగా ఆస్వాదించవచ్చునని తెలంగాణ స్టేట్ వెస్ట్ అద్యక్షులు శ్రీయదుకృష్ణ గారు తెలిపారు. అలాగే జిల్లా అధ్యక్షులు శ్రీసాంబశివరావు,జోనల్ అధ్యక్షులు శ్రీరమేష్ బాబు ,అంజిబాబు, సెంటర్ ఇంచార్జెస్ శ్రీమతి శిరీష,శశి దేవి గారలు పాల్గొన్నారు.

## భారత దేశంలో విజయవంతంగా ముగిసిన ఇంటర్నేషనల్ మెజరర్స్ క్లినిక్






ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఈ. ఎమ్. ఈ.,సెయిలింగ్ అసోసియేషన్ (ఈ. ఎమ్ ఈ. ఎస్. ఏ.) భారతదేశంలో మొదటి అంతర్జాతీయ కొలతల (ఐ. ఎమ్ ) క్లినిక్ని 2024 జూన్ 15 నుండి జూన్ 16 వరకు విజయవంతంగా పూర్తి చేసినట్లు సగర్వంగా ప్రకటిస్తున్నందుకు ఆనందంగా ఉందంటూ . లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్ష్నీ, వి. ఎస్. ఎమ్., కమాండెంట్ నేతృాఎత్వంలో జరిగిన ఈ మైలురాయి ఈవెంట్ ఎమ్. సి. ఈ. ఎమ్. ఈ కల్నల్ కమాండెంట్ క్రోప్స్, యొక్క ఈ. ఎమ్. ఈ., కమాండర్ ఈ. యే. ఈ.,, సెయిలింగ్ అసోసియేషన్ భారతదేశ సెయిలింగ్ కమ్యూనిటీకి ఒక పెద్ద ముందడుగును సూచిస్తుందని అన్నారు. వరల్డ్ సెయిలింగ్ నుండి 8 నెలల సమగ్ర ఆమోద ప్రక్రియ తర్వాత,ఐ. ఎమ్., క్లినిక్ గ్రేట్ బ్రిటన్ నుండి అంతర్జాతీయ ప్రతినిధి మిస్టర్ ఇవాన్తో సహా 18 మంది అంకితభావంతో పాల్గొనేవారిని ఒకచోట చేర్చింది. వరల్డ్ సెయిలింగ్ ద్వారా వివరించబడిన చీఫ్ ఇన్స్ట్రక్టర్ మిస్టర్ డియాజ్ నిపుణుల మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది, శిక్షణ అత్యున్నత ప్రపంచ ప్రమాణాలకు కట్టుబడి ఉందని నిర్ధారిస్తుంది. ఈ క్లినిక్ని హోస్ట్ చేయడం ఐ. ఎమ్. ఐ., ఎస్ ఏ.,కి భారతదేశానికి ఒక స్మారక విజయం అందించడం జరిగిందన్నారు. ఇది అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం, సెయిలింగ్లో సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడంలో మా అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది ఆచరణాత్మక మరియు సైద్ధాంతిక శిక్షణపై దృాఎష్టి సారించి, అంతర్జాతీయ కొలతల యొక్క కఠినమైన ప్రమాణాలు మరియు అంచనాలకు పాల్గొనేవారు పరిచయం చేయబడ్డారు. సెయిలింగ్ కొలతలలో ఖచ్చితత్వం అంతర్జాతీయ మార్గదర్శకాలకు కట్టుబడి ఉండటం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, ముఖ్య బోధకుడు మిస్టర్ డియాజ్, పాల్గొనేవారి ఉత్సాహాన్ని మరియు అంకితభావాన్ని మెచ్చుకున్నారు. ఈ క్లినిక్ యొక్క విజయం పాల్గొనేవారి కృాఎషి మరియు అంకితభావానికి మరియు మిస్టర్ డియాజ్ అందించిన అసాధారణమైన మార్గదర్శకత్వానికి నిదర్శనం. ఈ ఈవెంట్ మా ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా నిర్వహించబడ్డాయన్నారు.

# చంద్రమౌనేష్ యాదిలో...సినీసంగీత విభావరి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఇంటర్నేషనల్ అచీవర్ అవార్డు గ్రహీత డా.రవిమన్యు వ్యవస్థాపకులు సుస్వర సుగుణకళాభారతి–రవిమన్యు ఆర్ట్స్ ఆధ్వర్యంలో చంద్రమౌనేష్ (రవిమన్యు కుమారుడు)యాదిలో సినీసంగీత విభావరి జరిగింది. గాయనీ గాయకులు అతిథులు చంద్రమౌనేష్‌కు ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది. చంద్రమౌనేష్ భౌతికంగా లేకున్నా తన మనసులో ఎల్లప్పుడు ఉంటాడని నాన్న ప్రేమను చాటాడు రవిమన్యు. వర్ధంతిని జయంతిగా జరుపుకుంటూ ఇది రెండోసంవత్సరమని ఆయన ఆర్ద్రంగా తెలిపారు. జీ.చేతనలాస్య, చైత్ర, లోహిత, సుచరిత,ఆర్య, వినీల–సౌభాగ్యలక్ష్మి, లక్ష్మీగోపాల్, రవిమన్యులు పాటలను ఆలపించారు. గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ ,దైవజ్ఞశర్మ, మల్లెపూల వెంకటరమణ,యాంకర్ గాంధీ,నిశిజారమణి పాల్గొన్నారు.

# ఇప్పీ తాజా ప్రచారం ఇప్పీ

### టాస్ ' ని ఆవిష్కరించిన రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా సూర్య కుమార్ యాదవ్



హైదరాబాద్: సన్ఫీస్ట్ ఇప్పీ తమ ఇన్స్టాగ్రామ్లో తమ తాజా ప్రచారం ' ఇప్పీ టాస్' గురించి వెల్లడించింది. ప్రచారం గురించి ఐటిసి లిమిటెడ్ స్నాక్స్, నూడుల్స్‌పాస్తా, ఫుడ్ బిజినెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కవితా చతుర్వేది మాట్లాడుతూ సన్ఫీస్ట్ ఇప్పీ సన్ ఫీస్ట్ నుండి ప్రముఖ ఇన్స్టంట్ నూడిల్‌పాస్తా బ్రాండ్, దేశంలో ఎక్కువ మంది ఇష్టపడే క్రికెటర్లు –రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా సూర్య కుమార్ యాదవ్ల తో తీర్చిదిద్దిన సరికొత్త ప్రచారంతో ఇది తిరిగి వచ్చిందన్నారు. ఈ వినోదభరితమైన ప్రచారంతో క్రికెట్ ఉత్సాహం తారాస్థాయి చేరుకుందన్నారు. జస్ప్రీత్ బుమ్రాసూర్య కుమార్ యాదవ్ తమ ఇన్స్టాగ్రామ్ హ్యాండిల్స్లో ది టాస్ గురించి పంచుకున్న పోస్ట్ల వెనుక రహస్యం తెలుసుకోవాలనే ఆసక్తి తో ఇప్పటివరకు ఇంటర్నెట్ లో ఆసక్తి నెలకొంది అన్నారు. ఆటగాళ్ల పోస్ట్ ల వెనుక అర్థం తెలియక సతమతమైన అభిమానుల ఆసక్తిని మరింత పెంచుతూ, ఇతరులు కూడా దీనిపై వైరల్ చేశారన్నారు. ఈ నూతన ప్రచారంలో రాహుల్ ద్రావిడ్ ప్రారంభించారన్నారు. ఐటీసి సన్ ఫీస్ట్ ఇప్పి నూతన టీవీసి అందరినీ ఆకట్టుకుంటుందని చెప్పారు.

## బీజేఎంసీలో పాఠశాలల అభివృద్ధికి చొరవ

### మేయర్, డిప్యూటీ మేయర్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో విద్యా వ్యవస్థ పటిష్టతకు చొరవతో పని చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు పాఠశాలలను అభివృద్ధి చేస్తామని వివరించారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి పుస్తకాలు, యూనిఫాంలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్రశేఖర్, రవీందర్‌రెడ్డి, అస్లాంబిన్ అబ్దుల్లా, భూపాల్‌గౌడ్, సీనియర్ నాయకులు ప్రేమ్‌గౌడ్, రాజిరెడ్డి, టింకురెడ్డి, సంగారెడ్డి, ఖాజా, సందీప్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నోముల ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం

మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 15) : మండలంలోని నోముల ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో చేరిన చిన్నారులకు ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తూ ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ నవనీత, ఉపాధ్యాయులు బాలు నాయక్, ఐలయ్య, అంగన్వాడీ టీచర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథపై ఇంటింటా సర్వే

★ ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్న సిబ్బంది ★ పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్

మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 15) : మంచాల గ్రామంలో శనివారం పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ పథకం నీళ్లు వస్తున్నాయా లేదా అనేది సర్వే చేస్తున్నట్లు సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి సమయానికి నీళ్లు వస్తున్నాయా లేదా అనేది ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలున్నాయా..?



గొర్రెలను పరిశీలిస్తున్న అప్పటి మంత్రులు,ఎమ్మెల్యేలు(ఫైల్).

**మొదటిపేజీ తరువాయి...** కానీ వికారాబాద్ జిల్లాలో గొర్ల సంఖ్య పెరగ లేదు, మాంసం ఉత్పత్తి పెరగ లేదు, గత ప్రభుత్వం పంపిణీ చేసిన మచ్చుకైనా గొర్రె, గొర్రె పొట్టేలు , గొర్రె పిల్ల చూద్దామన్న కనిపించడం లేదు. ప్రభుత్వం ఒక ప్రణాళిక బద్ధంగా పథకాన్ని అమలు చేయకపోవడం వలననే వికారాబాద్ జిల్లాలో సుమారు 100 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పథకం పేరుతో అవినీతి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వ సొమ్మును కాజేసిన నిందితులను గుర్తించి రికవరీ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## జాతీయస్థాయి షాట్ పుట్‌లో హస్నాబాద్ యువకుడికి గోల్డ్ మెడల్

మొదటిపేజీ తరువాయి...

జాతీయ స్థాయిలో యూత్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16 తేదిల్లో ఛత్తీసగడ్‌లో షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు. స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో గత ఆరు నెలలుగా కోచ్ రమేశ్ (ద్రోణాచార్య అవార్డు గ్రహిత) ఆధ్వర్యంలో శిక్షణ అందించి ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున సాయికిరణ్‌ను తీసుకెళ్లారు. దేశంలోని 29 రాష్ట్రాల నుంచి పోటీల్లో పాల్గొన్న షాట్‌పుట్ క్రీడాకారులకు ఈ నెల 15న క్వాలిఫై పోటీలు నిర్వహించారు. ఈ క్వాలిఫై రౌండ్‌లో 12 మందిని ఫైనల్ రౌండ్‌కు ఎంపిక చేశారు. ఆదివారం నిర్వహించిన ఫైనల్ పోటీల్లో సాయికిరణ్ 5 కిలోల షాట్‌పుట్‌ను 18 మీటర్ల 36 సెంటిమీటర్ల దూరం విసిరి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచాడు. దీంతో ఛత్తీస్‌గడ్ ప్రభుత్వం సాయికిరణ్‌కు గోల్డ్ మెడల్ అందించి సన్మానించారు. గోల్డ్ మెడల్ సాధించిన సాయికిరణ్‌ను కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ మాజీ సర్పంచ్ బి.పకీరప్ప, గ్రామస్థులు అభినందించారు.

## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి మృతి



మృతి చెందిన ఎద్దు

యాలాల మేజర్ న్యూస్ (జూన్ 16)ః

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన యాలాల మండలంలో తిమ్మయిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. తన వ్యవసాయ భూమిలో విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందింది తెలిపిన వివరాల ప్రకారం తిమ్మయిపల్లి గ్రామానికి చెందిన రైతు అశోక్ రావు తన పొలం వద్ద ఎద్దు తాడు తెంపుకొని పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు గడ్డి మేసేందుకు వెళ్ళగా కరెంట్ షాక్ తగలడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. పొలం దగ్గరికి వెళ్లి చూడగా ఎద్దు మృతి చెందింది కోరారు.తన జీవనోపాది అయిన ఎద్దు ధర సుమారు 42 వేల రూపాయలు అన్నారు,తన వ్యవసాయ భూమిలో ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర అర్థింగ్ తీగలకు ఎద్దు చనిపోవడంతో తనకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రతీక్ జైన్

మొదటిపేజీ తరువాయి...

వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సి.నారాయణ రెడ్డి నల్గోండ కలెక్టర్‌గా బదిలీ కాగా ఆయన స్థానంలో భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా పనిచేస్తున్న ప్రతీక్ జైన్‌ను వికారాబాద్ కలెక్టర్‌గా నియమించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రతీక్ జైన్‌కు జిల్లా అధికారులు బొకేలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కొత్త కలెక్టర్ ప్రతీక్ జైన్ మీడియాతో మాట్లాడుతూ.....

అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి చేస్తానని తెలిపారు.తనకు జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి కల్పించి వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా నియమించి,ఇక్కడి ప్రజలకు సేవా చేసే అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి,సిఎస్ శాంతికుమారిలకు దన్యావాదలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కోన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, వికారాబాద్,తాండూరు ఆర్డీఓలు వాసుచంద్ర,శ్రీనివాస రావు,జడ్పీ సీఈఓ సుదీర్,జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పల్వాన్ కుమార్,డీఈఓ రేణుకదేవి,డిపిఆర్ఓ చెన్నమ్మ,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేషం,డివైఎస్ఓ హన్మంత్‌రావు,డిఎఓ గోపాల్,ఎస్సీ కార్పోరేషన్ ఈడీ బాబు మోజెస్,జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ భాస్కర్,ఎపిఆర్ఓ ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

★కొత్త కలెక్టర్ ప్రతీక్ జైన్ నేపథ్యంః

వికారాబాద్ జిల్లా కొత్త కలెక్టర్ ప్రతీక్ జైన్ ఢిల్లీలోనే జన్మించి తన విద్యాభ్యాసం అంతా ఢిల్లీలో ఉన్న దయానంద విహార్ పబ్లిక్ స్కూల్లో చదివారు. 2009 సంవత్సరం నుండి 2013 సంవత్సరం వరకు ఐఐటి బీటెక్ ట్రిబుల్ ఈ ఈ ఈ కోర్సు గౌహతిలో పూర్తి చేశారు.అలాగే 2017 నుండి 2019 వరకు జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎంఎ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ కోర్సు పూర్తి చేశారు.ఇండియాలో 88% ర్యాంకు రావడం వలన మే 2018 నుండి జూలై 2019 వరకు అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేశారు. జూలై 2019 నుండి అక్టోబర్ 2019 వరకు జల శక్తి మినిస్టరీ దగ్గర అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేసి ,9 ఫిబ్రవరి 2020 రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ గా పని చేసి పదోన్నతి పై భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు చేపట్టారు.ప్రస్తుతం బదిలీల్లో భాగంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.



జిల్లా మీడియా బృందంతో కొత్త,పాత కలెక్టర్లు ప్రతీక్ జైన్,సి.నారాయణ రెడ్డి.

# ఈ నెల 19న ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి పౌర సన్మానం కార్యక్రమం

### బీజేపి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 16)ః చేవెళ్ల పార్లమెంటు నుండి భారీ మెజారిటీతో గెలుపొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఈ నెల 19న కొండా బాలకృష్ణారెడ్డి గార్డెన్‌లో పౌర సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని బీజేపి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలు సమావేశమై ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. కావున బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.శివరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. విజయ భాస్కర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, పాండు గౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు శిరీష, రాములు, సతీష్, వికారాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ వడ్ల నందు, ఎంపిటిసి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు మదన్ పల్లి రాజు, తలారి రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి

## చిన్నంగి వెంకటేష్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన దొడ్ల మల్లిఖార్జున్ ముదిరాజ్



**చిన్నంగి వెంకటేష్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన దొడ్ల మల్లిఖార్జున్ ముదిరాజ్**

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 16) :నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిషర్స్ కో ఆపరేటివ్ వెల్ఫేర్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన చిన్నంగి వెంకటేష్ ముదిరాజ్ ను జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, కౌన్సిలర్ దొడ్ల మల్లిఖార్జున్ ముదిరాజ్, సాకర బోయిన వెంకటేష్ ముదిరాజ్‌లు ఆదివారం మర్యాదపూర్వకం గా ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దొడ్ల మల్లిఖార్జున్ ముదిరాజ్ జిల్లా పరిధిలోని మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి, శంషాబాద్ జడ్పిటిసి చంద్రయ్య ముదిరాజ్, రాష్ట్ర ఆర్గనైజన్ సెక్రెటరీ, హైకోర్టు న్యాయవాది పాండు ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్ లు ఉన్నారు.

## ఈద్గాలో ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 16):

బక్రీద్ పురస్కరించుకొని ఘట్కేసర్ శివారెడ్డి గుడలోని ఈద్గాను మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి ఆదివారం స్థానిక కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్ తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ప్రత్యేక ప్రార్థనల కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఎండ తగలకుండా పందిర్లు వేయిస్తున్నామని వైస్ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో కుతుబుద్దీన్, అన్ను భాయ్, నబి, షకీల్, అయూబ్, ఖలీల్ ఉన్నారు.

## అక్రమంగా గోవులను తరలిస్తే అడ్డుకుంటాం

### - బిజీవైఏం మండల నాయకుడు యువరాజ్




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మెదక్ జిల్లాలో ఆవులను తరలింపు విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బజరంగ్దళ్,విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలపై దాడి చేయడం సరైనది కాదని అట్టి దాడినీ తీవ్రంగా ఖండిస్తూ,రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో తెలంగాణ రాష్ట్రం నిర్లక్ష్య ధోరణి చూపడం హేయమైన చర్య అని బిజెవై ఏం మండల నాయకులు యువరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వం తక్షణమే దాడికి పాల్పడ్డ వారిపై తగు చర్యలు చట్టపరంగా తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా అక్రమంగా ఆవులను తరలిస్తే ఎక్కడైనా వాటిని చంపాలని చూస్తే,గోరక్ష సంరక్షకులు, భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు సహించరని అడ్డుకుంటారన్నారు అట్టి పశువులను, గోశాలకు తరలిస్తామన్నారు

## ఆర్థిక సాయం అందజేత



**వడ్డేపల్లి మేజర్ న్యూస్.** మున్సిపాలిటీలోని శాంతినగర్ లో ఎలాంటి ఆధారం లేకుండా ఉన్న అచ్చమ్మకు శాంతినగర్ వడ్డేపల్లి సేవా సమితి వారు 4,00 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. సేవా సమితి వారు మాట్లాడుతూ ప్రతినెల అచ్చమ్మకు ఆర్థిక సాయం అందించే ప్రయత్నం చేస్తామని సేవాసమి తి వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫేకు అస్లాం షరీఫ్. దాసవరం. నాగరాజు. దొంద రమేష్.మాలిక్. ఆటో ఖలీల్. డిస్ గౌస్ .పాల్గొన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాకు వచ్చిన నూతన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరే రాములు, కోట్ల రవి, కమ్మర్‌మియా, దివాకర్, దేవన్న యాదవ్, రోహిత్ , ప్రవీణ్ రెడ్డి, దాసరాజుల భాస్కర్, గడ్డం వినోద్, అక్షయ్, నరసింహ, ఆసిఫ్, గట్టు రాజు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి కి నివాళి అర్పించిన జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 28వ వార్డుకి చెందిన రిటైర్డ్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి చిన్నారెడ్డి వారికి మనోధైర్యమిచ్చారు. నివాళులర్పించిన వారిలో కదిరే రాములు, కోట్ల రవి, కమ్మర్‌మియా, దివాకర్ దేవన్న యాదవ్, రోహిత్, ప్రవీణ్ రెడ్డి, దాసరాజుల భాస్కర్, గడ్డం వినోద్, అక్షయ్, నరసింహ, ఆసిఫ్,గట్టు రాజు, చరణ్ తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.విజయేందిర బోయి

### - కలెక్టర్‌కు స్వాగతం పలికిన రెవెన్యూ

### - అదనపు కలెక్టర్‌లు, పలు శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు





**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్‌గా బి. విజయేందిర బోయి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాకు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు అర్.బి.అతిథి గృహం వద్ద పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు,అదనపు ఎస్.పి.రాములు, అర్.డి. ఓ నవీన్ స్వాగతం పలికారు.అనంతరం నేరుగా జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ను ఛాంబర్లో అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎస్.మోహన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కృష్ణ,డి.పి.అర్. ఓ శ్రీనివాస్,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డి.డి.పాండు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శంకర్,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఏ.నట రాజ్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలెక్టర్ కు పూల బొకేలు అందించి సాదరంగా కలిశారు. అనంతరం తహశీల్దార్ లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ధరణి పెండింగ్ దరఖాస్తులు, సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా ఏర్పాట్ల పై సమీక్షించి సూచనలు చేశారు

# నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన బదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా నూతన కలెక్టర్ గా బదావత్ సంతోష్ ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐఏఎస్ ల బదిలీలలో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న బదావత్ సంతోష్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం ఉదయం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా బదావత్ సంతోష్ బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వెల్దండ తహసిల్దార్ రవికుమార్, కలెక్టర్ సీసీలు, వ్యక్తిగత సిబ్బంది ఖాజా మైనుద్దీన్, గౌతమ్ లు పూల బొకేతో స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం నూతన కలెక్టర్ బదావత్ సంతోష్, క్యాంపు కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ఉదయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన కలెక్టర్ బాదావత్ సంతోష్ ను ఉదయ్ కుమార్ పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.

# నారాయణపేట జిల్లాకి నూతన కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సిక్తా పట్నాయక్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా నూతన కలెక్టర్‌గా సిక్తా పట్నాయక్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సిక్తా పట్నాయక్ నారాయణ పేట జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం ఇక్కడి జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్‌గా ఆమె బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ. నర్సింగరావు, డిపిఆర్ఓ ఎం.ఏ.రషీద్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది, అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. కాగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని వివిధ విభాగాల కార్యాలయాలను పరిశీలించారు.

# వైభవంగా ధ్వజారోహణం. : గరుడ ముద్ద కోసం పోటెత్తిన భక్తులు..



**నాగర్ కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ మండలంలోని శ్రీపురం శ్రీ రంగనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా ఆదివారం వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీమహావిష్ణువునకు అత్యంత ప్రీతిపాత్రుడైన గరుత్మంతుడి పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల ప్రారంభానికి సంకేతంగా ధ్వజారోహణం, సకల దేవతలను ఆహ్వానించే దేవతహ్వానం,బేరి పూజ,తదితర కార్ర్యమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గరుత్మంతునికి నైవేద్యంగా పెట్టిన అనంతరం గరుడ ముద్ద అనే ప్రసాదాన్ని సంతానం కోరుకునే దంపతులకు అందచేశారు.గరుడ ముద్ద ప్రసాదం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు పోటేత్తారు. సాయంత్రం స్వామి వారి పల్లకి సేవ, తీర్థ ప్రసాద గోష్ఠి, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. నేడు స్వామి వారి కళ్యాణం శ్రీ రంగనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి తిరు కళ్యాణం సోమవారం ఉదయం 11 గంటల నుంచి నిర్వహించనున్నారు. కళ్యాణోత్సవం కోసం పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరుకానుండడంతో విశేష ఏర్పాట్లు పూర్తి చేశారు. కళ్యాణోత్సవానికి విచ్చేసే భక్తుల కోసం అన్నప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఉత్సవాలకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకానున్నారని వారు తెలిపారు సోమవారం సాయంత్రం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు సుమారు 25 అడుగుల ఎత్తైన భారీ రథంపై స్వామివారిని మాడవీధుల్లో ఊరేగించనున్నారు.

# పల్లెలకు పచ్చని శోభ



మొక్కపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 16)ః మేడ్చల్ జిల్లాలో పచ్చదనం పెంచడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తోంది. జిల్లాలో వర్షాలు కురిసిన పిమ్మట మొక్కలు నాటేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందుబాటులో ఉన్న నర్సరీల్లో మొక్కల సంరక్షణ బాధ్యతలు పర్యవేక్షిస్తూనే.. కొత్తగా అవెన్యూ ప్లాంటేషన్ సహా ఇతర ఖాళీ ప్రదేశాలను గుర్తిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల పర్యవేక్షణలో 2024లో నాటాల్సిన లక్ష్యాలను నిర్దేశించారు.

**ఈ సంవత్సరం ప్రత్యేక ఏర్పాట్లు:**

జిల్లాలోని నర్సరీల్లో 45 లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధం గా ఉన్నాయి. జిల్లాలో ఈ ఏడాదిలో 39.27 లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించారు. దీనికి తగ్గట్టుగానే అటవీ శాఖ తూముకుంట, కండ్లకోయ, దూలపల్లిల్లోని మూడు నర్సరీల్లో 8 లక్షల మొక్కలను పెంచగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో 58 గ్రామాల్లోని నర్సరీల్లో 20 లక్షల మొక్కలు, 13 పురపాలక సంఘాలలోని నర్సరీల్లో 17 లక్షల మొక్కలను పెంచారు. ఈ ఏడాది గతంలోని మొక్కల తో పాటు టేకు,ఈత,వెదురు, మలబార్, ఇప్ప, మద్ది, వెలగ, మర్రి, వేప, రేల, బాదాం, రావి, చింత, తులసి, నిమ్మ, జామ, సీతాఫలం, ఖర్జూర, మందార, సన్నజాజి, మల్లె నాటేందుకు చర్యలు తీసుకుం టున్నారు.

**మొక్కల సంరక్షణ అంతంత మాత్రమే..!**

2023 సంవత్సరంలో మేడ్చల్-మల్కా జిగిరి జిల్లావ్యాప్తంగా 63.90 లక్షల మొక్కలు నాటితే అందులో 90 శాతం బతికినట్లు అధికారిక గణాంకాలు చెబు తున్నాయి. ఇందులో 85-80 శాతం మొక్కలు ఎదిగాయని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు. కానీ, కాగితాల్లోనే మొక్కల లెక్కలు పక్కాగా ఉంటున్నా క్షేత్రస్థాయిలో అనుకున్న పురోగతి లేదనేది ఆయా ప్రాంతాలను పరిశీ లిస్తే తెలుస్తోంది. పలు సమావేశాల్లోనూ ప్రజా ప్రతినిధులు హరితహారానికి సంబంధించి కాగితాల్లోని లెక్కలకు క్షేత్రస్థాయిలో వాస్తవాలకు వ్యత్యాసముందనే ఆరోపణలు చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 2016లో మొదలైన ఈ కార్యక్రమం ఏటా సాగుతోంది. ఇప్ప టివరకు జిల్లాలో దాదాపు 5 కోట్ల మొక్కలు నాటినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే రోడ్ల పక్కన నాటిన మొక్కలు సంరక్షణ లేకపోవడంతో ఎండిపోతున్నాయి. దీంతో మరుసటి ఏడాది అదే చోట మొక్కలను నాటు తున్నారు. ఆయా శాఖలవారీగా లక్ష్యాలను కేటాయించినప్పటికీ, వాటిని సంరక్షించే విషయాన్ని విస్మరిస్తున్నారు.

**● మొక్కలు నాటేందుకు ప్రత్యేక ఏర్పాట్లు ● ఈ ఏడాదిలో 39.27 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం ● పచ్చదనం పెంచటమే లక్ష్యంగా మొక్కలు నాటడం ● మేడ్చల్ జిల్లాలో 71 నర్సరీల్లో పెరుగుతున్న 45 లక్షల మొక్కలు ● వర్షాలు పడగానే.. మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధం**

ఎక్కువ లక్ష్యాన్ని పెట్టి ఆదరాబాదరగా మొక్కలు నాటే తంతును ముగించే కన్నా.. తక్కువ మొత్తంగా లక్ష్యాన్ని ఇచ్చి ...నాటిన ప్రతి మొక్కను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్రస్థాయి అధికారులు జిల్లాలకు ఆదేశాలిచ్చారు.

**భూములు అన్యాక్రాంతం కాకుండాః**

జిల్లాలో భూముల విలువ ఆకాశానంటంతో ధరలు అందనంత దూరంలో పెరిగాయి. దీంతో ప్రభుత్వ, అసైన్డ్, అటవీ, చెరువు శిఖం భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. మరో వైపు ప్రభుత్వస్థలాలనూ అక్రమార్కులు వదల టం లేదు. వీటిని రక్షించేందుకు అవసరాలు నిమిత్తం సేకరించిన భూముల్లో మొక్కలు నాటనున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పారిశ్రామిక ప్రాంతాలలో కూడా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సామూహిక వనాల పెంపకానికి స్థలసేకరణ లో ఆయా శాఖల అధికారులు నిమగ్నమయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలు మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వకాల పనులు చేపడుతు న్నారు. అర్బన్ పార్కు లు సహా పట్టణాలు, గ్రామాల్లో గుంతల తవ్వకాల పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. మేడ్చల్ జిల్లాలో చాలా ప్రాంతం పట్టణ ప్రాంతంగా మారడంతో..చిన్న,సన్న కారు రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో అలాగే పండ్ల తోటలలో,ప్రతి మండలంలో సుమారు 50 ఎకరాల్లో ప్రత్యేకంగా మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.



మొక్కలు నీరు పోస్తున్న దృశ్యం.

**ప్రాంతాల వారిగా మొక్కల లక్ష్యంః**

జిల్లాలో 13 పురపాలక సంఘాలు ఉండగా, హరితహారంలో భాగంగా బోడుప్పల్లో 3 లక్షల మొక్కలు, పీర్జాదిగూడలో 3.73 లక్షలు, జవహర్ నగర్ లో 3.49 లక్షలు, నిజాంపేటలో 3.76 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణ యించారు. మేడ్చల్లో 1.39 లక్షలు, పోచారం లో 71 వేలు, తూముకంట లో 70 వేలు, దుండిగల్లో 2.21 లక్షలు, ఘట్కేసర్లో 74 వేలు, నాగారంలో 1.14 లక్షలు, దమ్మాయిగూడలో 1.68 లక్షలు, గుండ్ల పోచంపల్లిలో 1.50 లక్షలు, కొంపెల్లిలో 1.79 లక్షలు నాటాలని నిర్ణయిం చారు. కీసర మండలంలో 1.55 లక్షలు, శామీర్ పేటలో 1.30 లక్షలు, ఎంసీపల్లిలో 1.66 లక్షలు, మేడ్చ ల్లో 1.70 లక్షలు, ఘట్కేసర్ మండలంలో 1.84 లక్షలు మొక్కలు నాటనున్నా రు. మిగతా మొక్కలన్నీ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్దేశిం చిన ప్రదేశాల్లో నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

## చెప్పిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### బక్రీద్‌ను ఘనంగా జరుపుకోవాలి



తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 16)ః నేడు సోమవారం నాడు జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముస్లిమ్ సోదరి, సోదర మనులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు చెప్పారు తాండూరు ప్రాంతంలో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది అని ఆయన గుర్తు చేశారు బక్రీద్ పండుగ భక్తీ, త్యాగం, కరుణ, విశ్వాసం, అనే గొప్ప గుణాలను పెంపొందిస్తుంది అని ఆయన అన్నారు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సకల మత విశ్వాసాలను సంప్రదాయాలను గౌరవిస్తుంది అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ముస్లిం సోదరులు ఈ బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 16)ఃసైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ మధ్య కాలంలో చాలా రోజుల నుండి ఎస్బిఐ టీజీబీ, పీఎం కిసాన్ అప్డేట్, పీఎం యోజన, ఇతర అప్డేట్ కోసం అంటూ వాట్సాప్ గ్రూప్ లో వస్తున్న ఏపీకె ఫైళ్లను ఎవరు కూడా డౌన్లోడ్ చేసుకోకూడదని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఈ అప్లికేషన్ ఎవరు కూడా డౌన్లోడ్ చేసుకోవద్ద న్నారు. తద్వారా బ్యాంకు ఖాతా నుండి డబ్బులు కట్ అవుతున్నాయి. మన ఫోన్ మొత్తం హ్యాక్ అవుతుంది. మనకు తెలియకుండా మనకు ఉన్న వాట్సాప్ గ్రూప్ లలో మనవాళ్లు నుండి వచ్చిన కూడా మనకు తెలిసిన వాళ్ళ నుండి వచ్చిన వాట్సాప్ గ్రూప్ లో నుండి వచ్చిన అని ఇది ఓపెన్ చేస్తే సమస్యలో పడే అవకా శం ఉందన్నారు. కావున ఇలాంటి యాప్ లో ఎప్పుడైనా వస్తే ఇప్పటినుంచి ఎవరు ఓపెన్ చేయకూడదు అని ఆటోమేటిక్ గా షేర్ అవుతుంది. అలా మనకు తెలియకుండా మన ఫోన్ మొత్తం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతుంది. కావున ఎవరు కూడా లింక్ ఓపెన్ చెయ్యొద్దన్నారు.

### ఘనంగా పూర్వ విద్యార్థుల

# ఆత్మీయ సమ్మేళనం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 16):
ఆ నాటి మధురస్మృతులుతో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా పూర్వపు విద్యార్థులు సమ్మేళనం ఆదివారం జరుపుకున్నారు. మూడు చింతలపల్లి మండలం ఉద్ధమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997 - 98 సంవత్సరం పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. ఈ సందర్భంగా చీర్యాల పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పూర్వపు విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో సందడిగా గడిపారు. తమ చిన్ననాటి స్నేహితులు చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో పాటు స్కూల్ సమయాల్లో చేసిన అల్లరి చేష్టలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వపు విద్యార్థులు పలు ఆట పాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భ ంగా పలువురు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తర్వాత తమతో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ వారి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అమెరికా నుంచి వచ్చిన స్నేహితురాలితో అందరూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి, కిరణ్ రెడ్డి, శంకర్, పద్మారావు, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల యజమాన్యాలకు

# అమ్ముడుపోయిన విద్యాధికారులు!

**● ఫీజులను నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి**

**● పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 16)ః కార్పొరేట్ ,ప్రైవేటు యజమాన్యాలకు విద్యాధికారులు అమ్ముడు పోయారని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నప్పటికీ ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు. జిఓఎంఎస్ నెంః 42 ప్రకారం జిల్లాలోని డిస్టిక్ ఫీజు రెగ్యులేటింగ్ కమిటీ యొక్క అనుమతి తీసుకున్న తర్వాత మాత్రమే ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ ఫీజులను పెంచుకోవాలని కానీ జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అనుమతులు లేకుండా తమ ఇష్టానుసారంగా, బుక్ స్టాల్స్‌తో కుమ్మక్కై తమ ఇష్టానుసారంగా నోటు పుస్తకాలు, పుస్తకాలు అధిక రేట్లకు అమ్ముతూ దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ స్కూల్ యొక్క ఆరాచకాలు రోజురోజుకు వికారాబాద్ జిల్లావ్యాప్తంగా పెరిగిపోతున్నప్పటికీ సంబంధించిన విద్యాధికారులు చర్యలు తీసుకోకపోవడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. స్కూల్ డ్రెస్సులు, పుస్తకాలు, నోట్ బుక్స్, సంబంధించిన స్కూల్లో అమ్మకూడదదని ఒక సైడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ ఇవేవీ పట్టించుకోకుండా వికారాబాద్ జిల్లావ్యాప్తంగా కార్పొరేట్ మరియు ప్రైవేటు స్కూల్ యొక్క దందా రోజురోజుకు మితిమీరి పోతుందన్నారు. మాకు అడ్డు ఎవరూ లేరు అన్నట్టుగా తమ ఇష్టానుసారంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల దగ్గర నిబంధనలు విరుద్ధంగా ఫీజులను వసలు చేస్తూ, ఏకంగా ఎల్కేజీ పుస్తకాలను 8000 రూపాయల నుండి 10,000రూపాయల వరకు అమ్ముతూ కొన్ని స్కూలు ఏకంగా కొన్ని వేల రూపాయల వరకు ఫీజుల దోపిడికి పాల్పడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. కొన్ని బుక్ స్టాల్స్ తో ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ కుమ్మక్కై కమిషన్లకు పుస్తకాలను మరియు నోటు పుస్తకాలు అమ్ముతున్న పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. అక్రమ ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దానితోపాటు 25% విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయలేని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్లో గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లావ్యాప్తంగా పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని, పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా సభ్యులు అశోక్ ,సురేష్ లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్

## ఆధునిక వ్యవసాయంతో ప్రయోజనాలు

### - జూలై 15 వరకు రైతులు విత్తనాలు వేసుకోవచ్చు

### - మండల వ్యవసాయ అధికారి నాగార్జునరెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** ఆధునిక వ్యవసాయ పద్దతులను ఉపయోగించి వ్యవసాయం చేయడం ఎంతో శ్రేష్టకరమని,అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పుల వల్ల వ్యవసాయ రంగంలో సరికొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయనివాటిని రైతులు తెలుసుకోవడానికి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. లింగాల మండలంలో మే నెలలో సాధారణ వర్షపాతం 30.7కు గాను 26.4 మిల్లీమీటర్లు నమోదు అయినట్లు తెలిపారు. జూన్ నెల ఇప్పటివరకు సాధారణ వర్షపాతం 75. 0 కు మించి అధికంగా 158 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిందన్నారు. లింగాల మండల వ్యాప్తంగా పత్తి 420 ఎకరాలు, మొక్కజొన్న 1650 ఎకరాలు, జొన్న 110 ఎకరాలు రైతులు సాగు చేసుకుంటున్నారని వెల్లడించారు. ఇంకా జులై 15 వరకు కంది మొక్కజొన్న ఇతర పంటలు రైతులు వేసుకోవచ్చునని సూచించారు. నాణ్యమైన విత్తనాల ఎంపికల తోనే అధిక దిగుబడులు సాధించవచ్చునని కాబట్టి రైతులు అన్ని జాగ్రత్తలు పాటిస్తూ వ్యవసాయ శాఖ అనుమతులు ఇచ్చిన దుకాణాలుని విత్తనాలనుకుని రసీదులను భద్రపరచుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలను నిర్మూలించాలని కోరారు. ఎరువులను దఫ దఫాలుగా వినియోగించడం వల్ల ప్రయోజనాల గూర్చి రైతులకు వివరిస్తున్నట్లు వెల్లడించారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మురుగునీటి కాలువలో పడి బాలుడు మృతి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన అల్లే జస్వంత్ అనే బాలుడు ఆడుకుంటూ ఇంటి సమీపంలోని మురుగునీటి కాలువలో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం రాజపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం... రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన అల్లే శివలింగం, రజితల రెండు సంవత్సరాల కుమారుడైన అల్లె జస్వంత్ ఆదివారం సాయంత్రం సమయంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో గల తమ ఇంటి సమీపంలో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న మురుగునీటి కాలువలో పడ్డాడు. గమనించిన తల్లిదండ్రులు హుటాహుటిన జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లడంతో బాలుడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఇద్దరు కుమార్తెల తర్వాత పుట్టిన ఒకే ఒక్క బాలుడిని గారంగా పెంచుకున్నామని, బాలుడు జస్వంత్ మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యుల, తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి

## చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి మృతి



**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని రానీపేట్ గ్రామంలో చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రనిపేట్ గ్రామానికి చెందిన మల్లేష్ 35 జీతంతో జీవనం కొనసాగిస్తున్నారు శనివారం రాత్రి భార్యతో గొడవపడి అర్ధరాత్రి ఇంటి సమీపంలో ఉన్న కానుగ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు స్థానిక పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు వ్యక్తి మృతి చెందినట్లు గా గుర్తించారు పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు మేనమామ రవీంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నట్లు ఎస్సై ఆనంద్ తెలిపారు

## జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో సహ పంక్తి భోజనాలు, వైద్య సేవలు







**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబ్ పేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహ చారి 31వ వివాహ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు.సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి పేద ప్రజలతో జేకే ట్రస్ట్ సభ్యులు నర్సింహ చారి సుధాకర్ చారి వారి కుటుంబ సభ్యులతో, హాజరైన ప్రజలతో పాటు కలిసి భోజనాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు పేద ప్రజల కోసం పని చేస్తుంది అని వారికి ఆపద సమయంలో అండగా ఉంటామని అన్నారు.ఇక ముమ్మందు జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పేద దంపతులు 162 జతలను అయోధ్య రామ మందిరం విహార యాత్రకు తీసుకెళ్తామని అన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఇప్పటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1995-1996 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జడ్చర్ల పట్టణంలోని ద్వారకా హెూటల్ లో ఆదివారం జరిగింది.ఆ బ్యాచ్‌లోని పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు సమ్మేళనంలో విధిగా పాల్గొని పాఠశాల విద్యాభ్యాసం సమయం లోని తమ మధురానుభూతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుని చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు.తమతోపాటు చదివి స్వర్గస్తులైన స్నేహితులను,తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను స్మరించుకుని 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు వారిని ఎంతగానో అలరింప చేశాయి.అనంతరం వారు పసందైన విందు భోజనాలు చేసి మరోసారి కలిసే అవకాశం కల్పించుకోవాలి అని ఒకరినొకరు మాట్లాడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో కైలాసపతి, చిన్నస్వామి, సత్యనారాయణ,రాములు,నర్సింలు, మహేందర్ రెడ్డి, నర్సింలు, భీమయ్య, యాది రెడ్డి, చెన్నయ్య, ఖలీల్, అశోక్, నరేందర్ గౌడ్, మంజుల, ఇందిర, కల్పన, పుష్ప, మంజుల, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండగకు గో హత్యలు నివారించాలి - విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్





**మరికల్ మేజర్ న్యూస్:** బక్రీద్ పండగ సందర్భంగా గో హత్యలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మరికల్ మండల ఎస్సై కే మురళి కి విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి మరికల్లోని ముస్లిం పెద్దలను మరియు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ పెద్దలను కార్యకర్తలను పిలిచి సమావేశం ఏర్పాటు చేసి గోహత్య లు జరగకుండా తీసుకోవాల్సిన సూచనలు సలహాలు తెలియజేశారు.

## చంద్రగుండ మఠంను సందర్శించిన శ్రీశ్రీ 108 సిద్ధ చరణేశ్వర శివా చర్య మహాస్వామి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని చంద్ర గుండ మఠానికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన గుల్బర్గా జిల్లా షాబాద్ తాలూకా సంగమేశ్వర సంస్థాన మఠాధితులు తనసవహ లి శ్రీశ్రీ 108 షాభర రేవణ సిద్ధ చరణేశ్వర శివాచార్య మహాస్వామి జి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు మండల కేంద్రంలో ఉన్న చంద్రగుండం మఠం లో ఈసారి నెలరోజులపాటు ఇక్కడే ఉంటూ ప్రత్యేక పూజలు చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు దిన దినం అభివృద్ధి చెందుతున్న ఈ మఠం మరింత అభివృద్ధి చెందాలని ఒక మాసం అంతా ఇక్కడే ఉండాలని నిర్ణయించుకున్నట్లు ఆయన వివరించారు మఠం సందర్శించిన స్వామితో పాటు నంది వడ్డేమాన్ లో వెలసిన శ్రీ శ్రీ శనీశ్వర స్వామి ఆలయ ప్రదానచకులు డాక్టర్ గువ్వ మఠం విశ్వనాథ శాస్త్రి ప్రత్యేక పూజలు భక్తులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల వల్లనే రైతులకు సాగునీరు

### - దేవరకద్ర ఎమ్మెల్యే జి .మధుసూదన్ రెడ్డి




**కొత్తకోట (చిన్న చింతకుంట) మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల వల్లనే రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు ఆదివారం కొత్తకోట, మదనపురం మండలాల శివార్లలోని భీమా ఫేజ్ 1 పంప్ హౌస్ నుండి అధికారులతో కలసి దిగువకు నీటిని విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భీమా ఫేజ్ 1 పంప్ హౌస్ నుంచి దిగువకు నీటిని విడుదల చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు, సకాలంలో వర్షాలు వర్షాలు కురవడం వల్ల జూన్ నెలలోనే దిగువకు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం లో నిర్మించిన ప్రాజెక్టుల వల్లనే నేడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతాంగానికి సాగునీరు, తాగునీరు అందుతుందని తెలియజేసారు. ఆనంతరం సరళ సాగర్ లిఫ్ట్ కు మోటార్ ఆన్ చేసి సరళ సాగర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు

# కూర రాజన్నను విప్లవ చరిత్ర క్షమించదు

– సిపిఐ(ఎం.ఎల్) చంద్రవుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్. – కామ్రేడ్ ఎం.వి. ప్రసాద్, వసంతక్కల 19 వ వర్ధంతి కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం.



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గోదావరిలోయ ప్రతిఘటన పోరాటంలో కామ్రేడ్ ఎం.వి.ప్రసాద్, వసంతక్కల లాంటి ఎందరో నిరాయుదులైన విప్లవకారులపై కొనసాగించిన హత్యా రాజకీయాలు, బెదిరింపులు, బౌతిక దాడులు, రాజకీయ తప్పిదాలకు కారకుడైన జనశక్తి కూర రాజన్నను చరిత్ర క్షమించదని, విప్లవ ప్రజానీకానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని సిపిఐ(ఎం.ఎల్) చంద్రవుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం హైదర్గూడా లోని ఎన్.ఎస్.ఎస్. భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మల్లెప్రబాకర్ మాట్లాడారు. కామ్రేడ్ చంద్రవుల్లారెడ్డి నిర్మించిన గోదావరిలోయ విప్లవ ప్రతిఘనోద్యమం పెడదోవ పట్టి, బలహీన పడడానికి, వివిధ సంస్థల విచ్చిన్నతకు కారకుడు జనశక్తి కూర రాజన్న అని ఆరోపించారు. దోపిడీ, పీడన, అణిచివేత లేని సమసమాజ స్థాపన కొరకు వందలాది మంది కామ్రేడ్స్ తమ ఆత్మ బలిదానాలతో బలమైన సిపిఐ(ఎం.ఎల్) పార్టీగా నిర్మితం అవుతున్న క్రమంలో ఆతను అనుసరించ విప్లవ వ్యతిరేక అన్యవర్గదోరణులు భారత విప్లవాన్ని తీవ్రంగా నష్టపర్చాయని అన్నారు. నేటికీ ప్రతిఘటన పోరాటం అనేక నిర్భందాలను, ఆటుపోటులను ఎదుర్కొంటున్నదని గుర్తు చేశారు. తనను ప్రశ్నించి, వ్యతిరేకించేవాళ్ళను సాయుధ ముఠా హత్యా రాజకీయాలకు, దాడులకు గురిచేసేవారని వెల్లడించారు. పార్టీలో ముందుకు వచ్చిన ప్రజస్వామిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన రాజన్న, విప్లవ వ్యతిరేకులు, అరాచకాలు, ఇన్ ఫార్మర్ల పేరిట అంతమొందించే సంస్కృాతిని పెంచి, పోషించారని అన్నారు. ఇప్పటికైన ఎం.వి. ప్రసాద్, వసంతక్కల 19 వర్ధంతి సందర్భ ంగా ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. కామ్రేడ్ సిపిరెడ్డి లాంటివారే తను చేసిన రాజకీయ, నిర్మాణ, వ్యక్తిగత తప్పిదాలపై బహిరంగంగా ఆత్మవిమర్శ చేసుకొంటూ విమోచన పత్రికలో ప్రచురించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరారు. అలాంటి సిపిరెడ్డికి నిజమైన వారసుడిగా నిలబడి, విప్లవ అభిమానులకు, ప్రజానీకంకు క్షమాపణలు చెప్పి, విప్లవ నిబద్ధతను చాటుకోవాలని కోరారు. ఎం.వి.ప్రసాద్, వసంతక్కలతో పాటు ఇప్పటిదాకా బౌతిక దాడులల్లో మట్టుబెట్టిన వారందరికి విప్లవ జోహార్లు అర్పించాలని, లేనియెడల కూర రాజన్నను చరిత్ర క్షమించదని హెచ్చరించారు. ఈనెల 18 నుండి 25 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగే ప్రసాదన్న, వసంతక్కల 19వ వర్ధంతి సభలను ఘనంగా నిర్వాహించాలని పిలువునిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు, భారత ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని అంటిపెట్టుకున్న వారికి నామినేట్ పోస్టులు దక్కాలి– రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్కలంక

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :నిజాయితీ కలిగిన పార్టీ కార్యకర్తలు ఎవరు? అంటే కాంగ్రెస్ పార్టీ వారే అని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. ఆదివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యాష్ కి గౌడ్ ను కలిసి కాంగ్రెసు పార్టీని వీడకుండా 40 సంవత్సరాలుగా కష్ట కాలంలో పార్టీకి అండదండగా పనిచేసిన వారిని గుర్తించాలని, వారికే నామినేట్ పదవులు ఇవ్వాలని కోరారు. పార్టీలు మారిన వారు పదవులు రాకపోతే వెళ్లిపోతారని వారు పార్టీలో పని చేయడానికి పనికిరారని అన్నారు.వారు పదవులు కాపాడుకోవడానికి పార్టీలో



పదవి కోసం వస్తారు వెళ్ళిపోతారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎప్పుడూ పార్టీని విడిపోరని గమనించి మాలాంటి వారు చాలామంది పార్టీని పట్టుకొని చాలా కాలం నుంచి పార్టీల కొనసాగుతున్నామన్నారు. అట్టివారిని గుర్తించి చైర్మన్ , డైరెక్టర్ పదవులు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. నీతి నిజాయితీగా పనిచేస్తున్న వారి గురించి ఆలోచించి పార్టీకి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలకు కనీసం10 ఇవ్వాలని కోరారు.

## డాక్టర్ రావుస్ ఈఎన్ టీ వైద్యశాలలో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీలోని డాక్టర్ రావుస్ ఈ ఎన్ టీ వైద్యశాలలో ఫాదర్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కెపిహెచ్బి కాలనీ లోని డాక్టర్ రావుస్ ఈ ఎన్ టీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించిన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేసిన చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి ఫాదర్స్ డే వేడుకలు జరిగాయి . వేడుకలకు ముఖ్య అతిథులుగా వైద్యశాల చైర్మన్ డాక్టర్ జి వి ఎస్ రావు, మేనేజింగ్ డైరెక్టర్ చైతన్య రావు, డైరెక్టర్ శ్రీ రావు లు పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, ఆటపాటలతో సందడి చేశారు. చిన్నారులకు గిఫ్ట్ లను ( స్కూల్ బ్యాగ్, కంపాక్స్ బాక్స్,లంచ్ బాక్స్, పెన్సిల్లు తో కూడిన కిట్) అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చిన్నారులు మాటలు రాకపోవడానికి ప్రధానమైన కారణం... పుట్టుకతోనే చిన్నారుల చెవిలో లోపాలు ఉండడమేనని అన్నారు. చెవికి సంబంధించిన వైద్య పరీక్షలు చేయించి అనుభవజ్ఞులైన డాక్టర్లతో శస్త్ర చికిత్స చేయిస్తే...మాటలు రాని చిన్నారులు తిరిగి మామూలు మనుషుల్లా మాట్లాడగలుగుతారని తెలిపారు. ఆ పిల్లల మొహాల్లో చిరునవ్వు కనిపిస్తుందని అన్నారు. మాటలు రాని చిన్నారులలో లోపాలను సకాలంలో గుర్తించి... సరైన శస్త్ర చికిత్సలు చేయించాలని.... వారికి బంగారు భవిష్యత్తును అందించాలని తల్లిదండ్రులను కోరారు. సమాజంలో ఎందరో చిన్నారులు మూగ చెవిటి సమస్యలతో బాధపడుతున్నారని వారందరికీ సేవ చేయాలన్న సంకల్పంతో రావు ఈ ఎన్ టీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సను అందిస్తున్నామనీ తెలిపారు.ఇప్పటివరకు వైద్యశాలలో 50 మందికి పైగా పేద చిన్నారులకు ఉచితంగా అత్యాధునిక వైద్య పరికరాలతో... అనుభాగ్యులైన డాక్టర్ శ్రీ రావు పర్యవేక్షణలో శస్త్ర చికిత్సలు నిర్వహించి వారికి తిరిగి మాటలు వచ్చేలా చేయడం జరిగిందన్నారు... వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స సేవ లను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు... భవిష్యత్తులో పేదలకు మరిన్ని వైద్య సేవలను ఉచితంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్లు సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## విద్యాసంస్థల దోపిడీపైనే మా పోరాటం

ఇండియన్ నేషనల్ యువ జన పార్టీ జాతీయ అధ్యక్షుడు క్రాంతి కుమార్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విద్య దౌర్భాగ్య పరిస్థితిలో ఉందని.. విద్యాసంస్థలను రౌడీలు నడువుతున్నారని వారి దోపిడీపైనే మా పోరాటం ఉంటుందని ఇండియన్ నేషనల్ యువ జన పార్టీ జాతీయ అధ్యక్షులు క్రాంతి కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో విద్యార్థుల సమస్యలు, ప్రజల గొంతుక అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కోశాధికారి కునాల్ యాదవ్, జాతీయ కోశాధికారి ప్రవీణ్ రెడ్డి, తెలంగాణ సభ్యులు రోహిత్ బజాజ్, ప్రధాన కార్యదర్శి హర్ష లతో కలిసి ఆయన మాట్లాడారు.. లక్షల ఫీజులు చెల్లించిన విద్యాసంస్థల్లో వసతులు కరువవుతున్నాయని అన్నారు. ఆడపిల్లలు వాష్రూమ్స్ లేక అవస్థలు పడుతున్న విద్యాశాఖ కండ్లు మూసుకోవడం సిగ్గుచేటు అన్నారు. నారాయణ, చైతన్య విద్యాసంస్థల్లో చదువుతున్న పిల్లలు వింత రోగాలు, ఆత్మహత్యలతో జీవితాలను అంతం చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. అవినీతిమయమైన వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడేందుకు తమతో కలిసి రావాలని పిలువునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి 8 డిమాండ్లతో కూడిన పత్రాన్ని విడుదల చేశారు. ప్రతి ఆదివారం అన్ని విద్యాసంస్థలు బందు ఉండాలని, ఆడపిల్లలకు వాష్రూమ్స్ శానిటరీ నాప్కిన్స్ ఏర్పాటు, ఎనిమిది నుంచి తొమ్మిది గంటలు మాత్రమే విద్యాసంస్థ పని చేయాలి, విద్యార్థులను శిక్షించిన యాజమాన్యంపై 48 గంటల్లో చర్యలు తీసుకోవాలి, ప్రతి కాలేజీలో ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ ఉండాలి, ప్రతి కాలేజ్ బయట నోటీస్ బోర్డ్ దానిపై విద్యార్థుల సంఖ్య, అధ్యాపకుల పేర్లు ఉండాలి, టీచర్లకు విద్యాబోధన తప్ప ఇతర పనులు చెప్పకూడదు, హాలిడేస్ అందరికీ ఉండాలని తెలిపారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ డిమాండ్లను తెలియపరచనున్నామని క్రాంతి కుమార్ స్పష్టం చేశారు.

## ‘నామస్మరణం–మోక్షదాయకం’ గ్రంథావిష్కరణ నేడు



ముషీరాబాద్,మేజర్న్యూస్ : డాక్టర్ బి.రామాచార్యులు రచించిన ‘నామస్మరణం –మోక్షదాయకం’గ్రంథావిష్కరణ సభ నేడు 17సోమవారం ఉదయం 10గం.లకు డా.కేవీరమణాచారి క్యాంపు ఆఫీసు,శాంతి నగర్లో నిర్వహించనున్నారు. డా.కేవీరమణాచారి, కసిరెడ్డి వెంకటరెడ్డి,డా.వెనిగళ్ళ రాంబాబు అతిథులుగా హాజరవుతు న్నారు. సాధనసాహితీస్రవంతి అధ్యక్షులు సాధననరసింహాచార్య,కార్యదర్శి శంభుని కుమార్ ఈమేరకు ఓ ప్రకటనలో తెలిపారు.సాధన సాహితీస్రవంతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## కవి చంద్రుడు జస్టిస్ చంద్రకుమార్!



ముషీరాబాద్ /రవీంద్ర భారతి, మేజర్న్యూస్ఃరిటైర్డ్ జస్టిస్ ‘నీకు మాకు ఆదర్శం’కవిత్వాన్ని రాసారు. కవితాత్మకకు పంక్తులు ఉదాహరణ యోగ్యం గా ఉన్నాయి.సా మాజికస్పృహతో కూడిన కవిత్వాన్ని జస్టిస్ రాసారు.సత్యధర్మవిదిత కవిత్వం మార్గనిర్దేశం చేస్తున్నాయి.ఇది హృదయవాధ కవిత్వం.ధర్మానికి, న్యాయానికి దగ్గరగా ఉండే మేధావి చంద్రకుమార్. మచ్చలేని చంద్రుడు ఈ జస్టిస్ .గొప్పవ్యక్తిత్వం కురిసిన ఈ కవిత్వం గొప్పగా ఉంది.ఆధునిక సమాజానికి పట్టిన రుగ్మతలనునిర్మూలించేందుకు ఈ కవిత్వం ప్రేరణగా నిలుస్తుంది.92పేజీల్లో మొత్తం 42 కవితలు ఉన్నాయి ఈ పుస్తకంలో. కవిత్వంతో పాటు చిత్రాలు కూడా వేయించడం బావుంది.లౌక్యం తెలిసిన తెలివైన వాళ్ళపై కవి ఆగ్రహం వ్యక్తం చేసాడు సున్నితంగా(91).ముక్కోటి దేవతలు ఒక్కటై తళుక్కున మెరిసినట్లు పాపల చిరునవ్వును అభివర్ణించారు ఈ కవి(పే79).గాంధీమార్గం వదిలి బ్రాందీ మార్గం పడుతున్న సమాజంపై వ్యంగాస్త్రాలు సంధించారు కవి(పే59). ఆడంబరాలు వేషభాషలపై కవి తన తిరస్కారాన్ని ధ్వజమెత్తాడు(పే40).ఎన్నాళ్ళీఅవినీతి?అంటూ ప్రశ్నిస్తున్నాడు కవి సామాజిక బాధ్యతతతో!(29).కవి సున్నితంగా, అధిక్షేపమార్గంలో రాసిన కవిత్వం ఆలోచింపచేసేదిగా, నేరుగా గుండెను తాకేలా ఉందనడంలో సందేహంలేదు!

# లక్ష్మాపూర్ గ్రామంలో పనిచేయని సీసీ కెమెరాలు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 16) : సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మూడుచింతలపల్లి మండలం లక్ష్మపూర్ గ్రామంలో నేర పరిశోధనకు ఉపయోగపడే సీసీ కెమెరాలు అధ్వానస్థితిలో పనిచేయకుండా మారాయి. శామీర్‌పేట పోలీసుల సూచన మేరకు గతములో ఇదే గ్రామానికి చెందిన యువ నాయకుడు క్యాతం మధు క్రిష్ణ దాతగా ముందుకు వచ్చి 30 సీసీ కెమెరాలు అందజేశారు. వాటిలో కేవలం రెండు కెమెరాలు తప్ప మిగతా కెమెరాలు పనిచెయ్యట్లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పనిచేసిన గ్రామపంచాయతీ పాలక వర్గం నిర్లక్ష్యం వలన ఏదైనా సంఘటనలు జరిగితే పరిశీలించడానికి అవకాశం లేకుండా పోయిందని, ఈ మధ్య కాలములో ఎక్కడ చుసినా నేరాలు, దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టాలంటే సీసీ కెమెరాలతో సులభతరం అవుతుందని శామీర్‌పేట



ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ పలు మార్లు చెప్పినప్పటికీ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో సీసీ కెమెరాలను పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అందరు ముందుకు వచ్చి సీసీ కెమెరాల మరమ్మతుకు సహకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామములో ఎటువంటి ఇబ్బంది వచ్చిన ముందు వుండే యువకులు వెంటనే స్పందించి శామీర్‌పేట పోలీస్ సహకారముతో సీసీ కెమెరాలను బాగుచేసుకోని గ్రామములో ఎటువంటి నేరాలు, దొంగతనాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**వ్యవసాయ పొలాల వద్ద కరెంటు వైర్లు కోసుకపోయిన దొంగలు...**

లక్ష్మాపూర్ గ్రామ పరిధిలో చెరువు వద్దనున్న వ్యవసాయ పొలాల వద్ద మోటార్ కరెంట్ వైర్లు శనివారం రాత్రి గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. పెట్రోలింగ్ పోలీస్ వాహనాలు రాత్రి పూట సంచరించాలని, గ్రామములో పలు కాలనీల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, ఇటువంటి దొంగతనాలు మరలా జరగకుండా చూడాలని రైతులు కోరుతున్నారు,

# నేడు బక్రీద్ పండగ : ఈద్గాను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 16):
భక్తి విశ్వసాలు, త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండగను ముస్లిం సోదరులు సోమవారం జరుపుకోనున్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని ఈద్గాలు, మస్జీద్‌లను ప్రత్యేక ప్రార్థనల కోసం ముస్తాబు చేశారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని ఈద్గాను మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి మైనారిటీ నాయకులతో కలిసి పరిశీలించారు. మున్సిపల్ కార్మికులతో ఈద్గా పరిసరాల్లో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు ఈద్గాకు సీసీ రోడ్డు వేయించాలని కోరగా త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎస్.ఎం.గౌసన్, అన్వర్ హుసేన్, ఆసిఫ్‌ఖాన్, సయ్యద్ మునీర్, ఆమేర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు**

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ఈద్గాలో ఉదయం 9 గంటలకు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు మైనారిటీ నాయకులు ఎస్.ఎం.గౌసన్ తెలిపారు. ఉదయం 8:30 గంటలకు



మైనారిటీ నాయకులతో ఈద్గాను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడి

స్థానిక జామే మస్జీద్ నుంచి ముస్లిం సోదరులు ర్యాలీగా ఈద్గాకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారని తెలిపారు. ఒక వేళ వర్షం కురిస్తే కొడంగల్ పట్టణంలోని జామే మస్జీద్‌లో ఉదయం 9 గంటలకు, మక్కా మస్జీద్‌లో 9:30 గంటలకు, ఇబ్రహిం మస్జీద్‌లో ఉదయం 8:30 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# మన్నె రాజును కలిసిన కోనాయిపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులు



మన్నె రాజును కలిసిన కోనాయిపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులు

- **జిల్లా అధ్యక్షుడు మన్నె రాజుకు శుభాకాంక్షలు తెలిపిన గుంటి కుమార్ ముదిరాజ్**

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 16) : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మత్స్య శాఖ సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మన్నె రాజును మండలంలోని కోనాయిపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మన్నె రాజు మాట్లాడుతూ కోనాయిపల్లి గ్రామంలో ప్రస్తుతం ఉన్న సొసైటీతో పాటు ముదిరాజ్ బిడ్డలు తమ కాళ్లపై నిలబడడానికి మరో సొసైటీని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు గుంటి కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ బిడ్డలు ఒకరిపై ఆధారపడి ఉండకుండా వారి కాళ్లపై వారు నిలబడేలా మత్స్య శాఖ సహకార సంఘం నుంచి పూర్తి సహకారం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుంటి దీపక్ ముదిరాజ్, గుంటి రమేష్ ముదిరాజ్, గుంటి కృష్ణ ముదిరాజ్, గుంటి సత్యనారాయణ ముదిరాజ్, గుంటి ఆంజనేయులు ముదిరాజ్, గుంటి భాస్కర్ ముదిరాజ్, జక్కుల యాదగిరి ముదిరాజ్, బోయిని కృష్ణ ముదిరాజ్, గుంటి చిన్న కుమార్ ముదిరాజ్, బొయిని శ్రీనివాస్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# మెదక్‌లో ముస్లింలపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



విలేకరులతో మాట్లాడుతున్న ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్

**ఎంఐఎం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్**

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 16): మెదక్‌లో జరిగిన సంఘటనలో ముస్లింలపై దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎంఐఎం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మెదక్‌లో హిందు వాహిని, భజరంగ్ దళ్, విశ్వహిందు పరిషత్, గో రక్షక సభ్యులు ముస్లింలపై దాడికి పాల్పడటం హేయమైన చర్య అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దాడులకు పాల్పడితే పోలీసులు చూస్తూ ఊరుకోవడం సమంజసం కాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. పండగల సమయంలో కులమతాల మధ్య చిచ్చు రేపేందుకు ఇలాంటి దాడులకు పాల్పడితే సహించేది లేదన్నారు. సమావేశంలో ఎండీ.సర్తాజ్ హుసేన్, షేక్ రుమాన్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.అజహర్, ఎండీ.షనావాజ్ హుసేన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన ఉద్యమకారులు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 16) : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉమ్మడి షామిర్ పేట మండల ఉద్యమకారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో ఆదివారం ఫాదర్స్ డే సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని ఉద్యమకారులు కలిసి ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కెసిఆర్ బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చే వరకు నాయకులు కార్యకర్తలు శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం తెలిపిన డిపిఆర్ఓ చెన్నమ్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్16): వికారాబాద్ జిల్లా కొత్త కలెక్టర్‌గా ఆదివారం బాధ్యతలు చేపట్టిన ప్రతీక్ జైన్‌ను కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో వికారాబాద్ డిపిఆర్ఓ చెన్నమ్మ బొకే అందజేసి స్వాగతం పలికారు.



కలెక్టర్‌కు బోకే అందజేస్తున్న డిపిఆర్ఓ చెన్నమ్మ.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చదివిన బడిలో 30 సంవత్సరాల తర్వాత కలయిక**



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 16):కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994-95 ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో ఆదివారం ఒక్కటై కలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన దాదాపు వంద మంది పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. దాదాపు 30సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో స్నేహితుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ గడిపారు. పోటా పోటీగా ఫొటోలు, సెల్ఫీలు తీసుకుని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. అనంతరం తమ పూర్వపు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## దేశ రక్షణకై నడుం బిగించిన వెంకటేష్ నాయక్

యాలాల మేజర్ న్యూస్ (జూన్ 16): మండలం పరిధిలో పెర్కంపల్లి తండా చెందిన నర్సింగ్ నాయక్, సోమి బాయి దంపతుల కుమారుడు వెంకటేష్ నాయక్ ఇటీవల ఆర్మీలో శిక్షణ పూర్తిచేసు కుని స్వగ్రామా నికి చేరుకున్న రు. గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు,శిక్షణ పూర్తి అనంతరం విధులు నిర్వర్తించడానికి పంజాబ్ రాష్ట్రానికి ఆదివారం దేశ రక్షణకై బయలుదేరారు. వెంకటేష్ నాయక్ జన్మదినం ఉన్నప్పటికీ దేశ సేవ కోసం తాండూరు రైల్వే స్టేషన్‌లో కేక్ కట్ చేసి తల్లిదండ్రులు స్నేహితులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



తల్లిదండ్రులతో వెంకటేష్‌నాయక్